RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్

సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-వరంగల్ రంగారెడ్డి ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :04 సంచిక :19 బుధవారం 15 ఏప్రిల్ 2026 పేజీలు -8 వెల రూ 5-00

## దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకం: ప్రధాని మోదీ

**ఢిల్లీ:** డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు. మరోవైపు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్రాల ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేడ్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు.

## రిపోర్టర్లు కావలెను

ఈ క్రింది పోస్టులకు అనుభవజ్ఞులు కావలెను

సబ్ ఎడిటర్లు - 02
బ్యూరో చీఫ్ (ఉమ్మడి వరంగల్ జిల్లా) - 01
స్టాఫ్ రిపోర్టర్లు - 06 (జనగాం, మానుకోట, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ)
అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్ - 01
యాడ్ ఆఫీసర్స్ - 02
సర్క్యులేషన్ ఆఫీసర్ - 01
అనుభవాన్ని బట్టి వేతనం ఇవ్వబడును.

ఇంకెందుకు ఆలస్యం...
9347332442, 8096677136 నంబర్‌కు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# గులాబీ దళం రివర్స్ గేర్..

## బీఆర్ఎస్ పార్టీ పేరు మార్చే ఆలోచనలో కేసీఆర్..?



**హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీ మళ్లీ టీఆర్ఎస్‌గా మారుతుందా అనే అంశం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. వరుస ఎన్నికల్లో ఎదురైన పరాజయాలు, పార్టీ కేడర్ నుంచి వస్తున్న ఒత్తిడి నేపథ్యంలో అధిష్టానం కీలక నిర్ణయం తీసుకునే దిశగా కదులుతోందనే ప్రచారం వేగంగా విస్తరిస్తోంది. టీఆర్ఎస్ అనే పేరుతోనే ప్రజల్లో బలమైన గుర్తింపు ఏర్పడిందని, ఆ పేరును మార్చిన తర్వాతే పార్టీకి గడ్డుకాలం మొదలైందనే అభిప్రాయం పలువురు నేతలు బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాబోయే ఎన్నికల్లో తిరిగి బలపడాలంటే పాత పేరుకే మళ్లాలని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. 2001లో కేసీఆర్ తెలంగాణ ఉద్యమ లక్ష్యంతో పార్టీని స్థాపించిన తర్వాత టీఆర్ఎస్ పేరు ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. నీళ్లు, నిధులు, నియామకాల వంటి అంశాలతో ప్రజల్లో సెంటిమెంట్‌ను పెంచుకున్న ఆ పార్టీ, తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014, 2018 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించి అధికారాన్ని నిలబెట్టుకుంది. టీఆర్ఎస్ అంటే తెలంగాణ, తెలంగాణ అంటే టీఆర్ఎస్ అనే స్థాయిలో ఆ బ్రాండ్

- మిగతా5లో

## ఆర్టీసీ సమ్మె పై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి

**మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్:** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయి. ఆర్టీసీ విలీనానికి సంబంధించి కమిటీ పని చేస్తుంది ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు చెప్పుకోవడానికి మా తలుపులు తెరిచే ఉన్నాయి. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చు మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనీ ఉద్యోగుల సమస్యలను సామరస్యపూర్వకంగా చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం మరియు కార్మిక సంఘాలకు సంబంధించిన అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని, ఈ రెండు అంశాలు తప్ప మిగతా ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలు వినేందుకు ఎల్లవేళలా తమ తలుపులు తెరిచి ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ అమలులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం ఎలాంటి డీఏ బకాయిలు లేవని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ అంశం కూడా ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై గత ప్రభుత్వం 9 సెప్టెంబర్ 2023న కమిటీ ఏర్పాటు చేసిందని ఎన్నికల షెడ్యుల్ కు 10 రోజులకు ముందు హడావిడిగా విలీనం అంశాన్ని ముందుకు తీసుకువచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి, జీఏడి సెక్రటరీ, రోడ్డు రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి మరియు ఆర్టీసీ ఎండీ సభ్యులుగా ఉన్నారని తెలిపారు. కమిటీ ఏర్పాటు అయిన 10 రోజుల్లోనే అక్టోబర్ 10, 2023న ఎన్నికల షెడ్యూల్ విడుదలై, నవంబర్ 30న ఎన్నికలు జరిగి, డిసెంబర్ 3న ఫలితాలు వచ్చాయని చెప్పారు. డిసెంబర్ 7, 2023న ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ప్రభుత్వం

-- మిగతా5లో

## ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి

**: భట్టి విక్రమార్క**



**ఖమ్మం జిల్లా, ఏప్రిల్ 14 :** దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం ఈరోజు (మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు.

**ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి..**

నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై

- మిగతా5లో

## ఈ దేశానికి మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారు

### మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం

### డా అంబేద్కర్ కు సీఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రొరేటా ప్రకారం నియోజకవర్గాల పెంపు జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోవడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మహిళల సీట్ల సంఖ్య తగ్గి ఆ వర్గాలు నష్టపోతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు అంతిమ లక్ష్యం రాజ్యాధికారం సాధించడమే అన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలకు విఘాతం కలుగుతున్న సందర్భంలో దళితులు, మేధావులు ఈ విషయంపై ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి , మంత్రులు ప్రజాప్రతినిధులతో కలిసి ట్యాంక్బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. "పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించి సమాజంలో సమాన విలువ, గౌరవం కల్పించిన నాయకుడు అంబేద్కర్ . మహిళా రిజర్వేషన్లతో నియోజకవర్గాల పెంపును ముడిపెట్టి కలగాపులగం చేయాలని ప్రయత్నిస్తున్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతోంది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పెంపు అని మొదట ప్రస్తావించారు. అభివృద్ధి చెందిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని అభ్యంతరం వ్యక్తం చేస్తే దామాషా ప్రకారం 50 శాతం పెంచుతామని చెబుతున్నారు. ఆ ప్రాతిపదిక ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరాలను పెంచుతుంది. దక్షిణాదిలో సీట్లు తగ్గడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మహిళలకు రిజర్వుడు సీట్లు తగ్గుతాయి. ఏ లెక్కన దక్షిణాది కోటాను తగ్గిస్తారు" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. "మహిళా రిజర్వేషన్ల పెంపుపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. చెప్పిన మాటపై

- మిగతా5లో

## ఎండల్లో బయటకు రావొద్దు..

### ప్రజలకు మంత్రి సీతక్క సూచనలు



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## అసమానతలపై అక్షర యుద్ధం చేసిన మహాయోధుడు అంబేద్కర్

### అంబేద్కర్ ఆశయాల సాధనే మనందరి లక్ష్యం కావాలి..

### టిడబ్ల్యూజేయు రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్..

### అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ట్రైబల్ జర్నలిస్టులు...





**హనుమకొండ,ఏప్రిల్ 14, అక్షర సవాల్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. మంగళవారము హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ లో అంబేద్కర్ విగ్రహానికి... పూలమాలవేసి ట్రైబల్ జర్నలిస్టులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక అసమానతలపై, అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ అంబేద్కర్. ఆయన చూపిన బాటలో నడవడం ద్వారానే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందన్నారు. స్వాతంత్ర్య భారత దేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని

- మిగతా5లో

# అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో శాయంపేట హవేలిలో క్రికెట్ సంబరం

**గాలి వెల్ఫేర్ సొసైటీ క్రీడోత్సవాలు ఘన విజయం**

**సంగెం జట్టు విజేత**



**శాయంపేట హవేలి, ఏప్రిల్ 14 । అక్షర సవాల్ ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శాయంపేట హవేలి గ్రామం క్రీడా సందడితో మార్మోగింది. గాలి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడోత్సవాలు యువతలో అపార ఉత్సాహాన్ని నింపాయి. అంబేద్కర్ ఆశయాలైన ఐక్యత, సమానత్వం, సామాజిక చైతన్యాన్ని క్రీడా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోటీల్లో ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సంగెం క్రికెట్ జట్టు ప్రథమ బహుమతిని, శాయంపేట హవేలీ జట్టు ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నాయి. విజేత జట్లకు అతిథులు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. క్రీడాకారుల ప్రతిభ, పోరాట పటిమ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గాలి యాకయ్య, ఉప సర్పంచ్ ఊరుగొండ అనిత, అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ కొంగర సారిబాబు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. సొసైటీ వ్యవస్థాపకులు గాలి సదయ్య, చైర్మన్ మాదాసి అశోక్, ఉపాధ్యక్షులు గాలి అన్వేష్, క్రీడా ప్రోత్సాహకారుడు గాలి రాంచందర్, మాసాని సామెల్ పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఉత్సాహవంతం చేశారు. ఆర్గనైజర్స్‌గా గాలి శ్రావణ్, గాలి అనిల్ సమన్వయం చేయగా, సీనియర్ క్రీడాకారులు కొంపెల్లి కృష్ణమోహన్, మంచాల వెంకటేష్, అట్ల కట్టమల్లు, గాలి సంపత్, గాలి ప్రకాష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామస్తులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంబేద్కర్ జయంతి వేడుకలను క్రీడా ఉత్సవంగా మలిచిన గాలి వెల్ఫేర్ సొసైటీపై గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపించారు. "జయంతి వేడుకలకు క్రీడా స్ఫూర్తి జోడిస్తే యువతలో ఐక్యత పెరుగుతుంది" అనే సందేశాన్ని ఈ వేడుక స్పష్టంగా చాటిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# నేడు ప్రజా పాలన మండల స్థాయి సన్నాహక సమావేశం

**ఏప్రిల్ 16 కార్యక్రమం అమలుపై వ్యూహరచన**

**అధికారులకు కీలక ఆదేశాలు**

**గీసుగొండ, ఏప్రిల్ 14 అక్షర సవాల్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి ప్రజా పాలన కార్యక్రమం విజయవంతమైన అమలుకు సంబంధించి సన్నాహక సమావేశం ఏప్రిల్ 15న ఉదయం 11 గంటలకు గీసుగొండ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కార్యాలయం వెల్లడించింది. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులందరూ, పంచాయతీ కార్యదర్శులు, ప్రింట్ మీడియా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. సమావేశంలో ఏప్రిల్ 16న నిర్వహించనున్న ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక, అమలు వ్యూహం, వనరుల కేటాయింపు, విధుల అప్పగింతలు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మీడియా సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ప్రతి శాఖ అధికారి తమ తమ థీమ్‌లకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీవో స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా కార్యక్రమం నిర్వహణలో సమన్వయం మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి వేగం చేకూరనుందని అధికారులు భావిస్తున్నారు.

# మామిడిగూడెంలో కంటైనర్ పాఠశాల



**మంగపేట/ఏటూరునాగారం,ఏప్రిల్ 14, అక్షర సవాల్:** ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం మామిడిగూడెంలో కంటైనర్ పాఠశాల సిద్ధమైంది. గతంలో ఇక్కడి గుత్తికోయల పిల్లలు సరైన వసతులు లేక పశువుల కొట్టంలోనే విద్యనభ్యసించేవారు. ఈ దుస్థితిపై వరుస కథనాలకు స్పందించిన రాష్ట్ర మంత్రి సీతక్క విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కంటైనర్ పాఠశాలలను ఏర్పాటు చేయించారు. ప్రస్తుతం ఈ కంటైనర్ పాఠశాల సిద్ధంగా ఉంది. త్వరలోనే మంత్రి సీతక్క చేతుల మీదుగా ఇది ప్రారంభం కానుంది.గంటలకుంట, మామిడిగూడెం గ్రామాల నుండి సుమారు 36 మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించనున్నారు.

# మట్వాడ పోలీస్ స్టేషన్లో అంబేద్కర్ జయంతి

**నివాళులర్పించిన సీఐ ఎన్ కరుణాకర్**



**వరంగల్ క్రైమ్, అక్షర సవాల్:**మట్వాడ పోలీస్ స్టేషన్‌లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇన్స్పెక్టర్ ఎన్. కరుణకార్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు సిబ్బంది తో కలిసి డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు , ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, న్యాయం, సామాజిక సేవ అనే ఆయన ఆదర్శాలను పాటించాలని సీఐ సంకల్పించారు.

# ప్రభుత్వ భూములపై కన్నేస్తే కఠిన చర్యలు ఖాయం







**గొర్రెకుంటలో రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాల కూల్చివేత..**

**తహసీల్దార్ రియాజుద్దీన్ వార్నింగ్**

**గీసుకొండ, ఏప్రిల్ 14 । అక్షర సవాల్ ప్రతినిధి:** ప్రభుత్వ భూములపై అక్రమంగా అడుగుపెడితే చట్టం ఉక్కుపాదం తప్పదని గీసుకొండ తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దీన్ ఘాటుగా హెచ్చరించారు. గొర్రెకుంట రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ స్థలంలో గుట్టుచప్పుడు కాకుండా చేపట్టిన అక్రమ నిర్మాణాలను ఆదివారం రాత్రి రెవెన్యూ--పోలీస్ సంయుక్త బలగాలు సంచలన రీతిలో కూల్చివేశాయి. తహసీల్దార్ వివరాల ప్రకారం, గొర్రెకుంట సర్వే నంబర్ 95లోని 28 ఎకరాల మల్లికుంట శిఖం భూమిని గతంలో ఐఎన్‌గా కన్వర్ట్ చేసి, జీఓ 58, 59 కింద అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. అయితే అదే సర్వే నంబర్‌లో ఇంకా 19 గుంటల మిగులు ప్రభుత్వ భూమి ఉండగా, దానిపై కొందరు వ్యక్తులు అక్రమంగా ఇళ్ల నిర్మాణాలకు తెరలేపారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆదివారం రాత్రి రహస్యంగా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారన్న సమాచారంతో అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. తహసీల్దార్ రియాజుద్దీన్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ బలగాలు సంయుక్తంగా దాడి చేసి నిర్మాణాలను నేలమట్టం చేశాయి. "దళారుల మాటలు నమ్మి ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకోవడం, కొనుగోలు--అమ్మకాలు చేయడం ప్రజలు మానుకోవాలి. ఇటువంటి అక్రమాలకు పాల్పడితే రెవెన్యూ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవు" అని ఆయన స్పష్టం చేశారు. మండల పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు కనిపిస్తే తక్షణమే రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# మహనీయుల జయంతి, వర్ధంతి ఇంకెన్నాళ్లు చేయాలి?...

**తెలంగాణ శ్రీనివాస్ నాయక్**

**వరంగల్, అక్షర సవాల్ :**భరతమాత ముద్దుబిడ్డ, అన్ని వర్గాల ఆదర్శప్రాయుడు, రాజ్యాంగ నిర్మత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని శు భాకాంక్షలు తెలుపుతూ.. ఘన నివళులర్పిస్తూ.... దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న మహనీయుల జయంతి, వర్ధంతి ఇంకెన్నాళ్లు అంటూ.. సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత, నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ సంచలన వ్యాఖ్యలు చేశారు నేడు దేశంలో అందరూ అంబేద్కర్ వాదులే.. జ్యోతిబాపూలే, సేవాలాల్ మహారాజ్ వారసులే ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది మహనీయుల త్యాగాలు పోరాట నేపధ్య చరిత్ర వెలకట్టలేనిది,

అమోఘం,అద్భుతమైనది కానీ వారి చూపిన మార్గంలో మన వాళ్లు ఎందుకు వెళ్లలేకపోతున్నారు? మందు, మాంసం, డబ్బు వీటికి అమ్ముడుపోయి టచ్బుల్, అన్టచ్బుల్ ఔట్సోర్సింగ్ బానిస జాతిలా మిగిలిపోవడానికి కారణం మన నిమ్న వర్గమే అన్నారు.. ఎవరు కూడా అంబేద్కర్,పూలే, సేవాలాల్ తదితర మహనీయులు మన ఇంట్లో పుట్టాలని కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు ప్రపంచ దేశాల విద్యాసంస్థల్లో వారి



విగ్రహాలు ఉన్నాయి కానీ భారతదేశంలో కనీసం వారి చరిత్ర పాఠ్య పుస్తకాల్లో లేకపోవడం విచారకరం... అంతేకాదు కనీస గ్రామపంచాయతీ లలో ఫోటోలు కూడా లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.. అందుకే ఆ మహనీయులను ఆదర్శంగా తీసుకుంటూనే ఈ న్యూ జనరేషన్ లో మనతోపాటు మన పిల్లలు, యువత మరో అంబేద్కర్, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి, సేవాలాల్ మహా రాజ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పండుగ సాయన్న ఇలా ఎంతోమంది లా ఎదగవలసిన అవసరం ఉందని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు

# జనగణన హౌజ్ బ్లాక్ లిస్టింగ్ తీరు పరిశీలన...

**వరంగల్ ,ఏప్రిల్ 14 అక్షర సవాల్ :** జనగణన హౌజ్ బ్లాక్ లిస్టింగ్ ప్రక్రియ బల్దియా ప్రధాన కార్యాలయం లో కొనసాగుతున్న నేపధ్యం లో సోమవారం అర్ధరాత్రి నగర మేయర్ గుండు సుధారాణి బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఆకస్మికం గా తనిఖీ నిర్వహించి కొనసాగుతున్న విధానాన్ని పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ జీ డబ్ల్యూ ఎం సి పరిధి లో మొత్తం 67 రెవెన్యూ వార్డుల పరిధిలో ఉన్న గృహ సముదాయాలు (హౌసింగ్ బ్లాకులు) కవర్ అయ్యే విధంగా సమగ్ర మ్యాపింగ్ చేపట్టాలని, ఏ ఒక్క గృహాన్ని వదలకుండా , ప్రతి వార్డుకు సంబంధించిన రెవెన్యూ సిబ్బంది, ఆర్‌వోలు, ఆర్ఐలు, బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు అందరితో



సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బంది సహకారం తో మ్యాప్ ఆధారంగా ప్రతి రెవెన్యూ వార్డు సరిహద్దులను పక్కా గా నిర్ధారించాలని ఇందులో భాగం గా ఒక్కో రెవెన్యూ సరిహద్దులో ఎన్ని హౌసింగ్ లే అవుట్ బ్లాకులు (హెచ్ ఎల్ బి సి ఎస్) ఏర్పడుతున్నాయో స్పష్టంగా గుర్తించి, వాటిని సక్రమం గా వర్గీకరణ చేయాలని, సరిహద్దులు దాటకుండా, క్లారిటీతో ఖచ్చితత్వంతో బ్లాకుల విభజన జరగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ ప్రక్రియపై సంబంధిత సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, క్షేత్ర స్థాయిలో ఎలాంటి సందేహాలు ఉన్నా నివృతి చేసుకుంటూ వేగవంతం చేయాలని, మ్యాపింగ్ ప్రక్రియలో పారదర్శకత, సమన్వయం, ఖచ్చితత్వం అత్యంత కీలకమని మేయర్ అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి బిర్రు శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష అక్షర యుద్ధం చేసిన అంబేద్కర్

**అంబేద్కర్ మార్గంలో నడవాలి...**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి**

**జులైవాడ, అంబేద్కర్ సర్కిల్లో నివాళులు**

**హనుమకొండ ఏప్రిల్ 14 అక్షర సవాల్ :** అన్న గారికి వర్గాల కోసం పోరాడిన వ్యక్తి, భారత రాజ్యాంగాన్ని రచించి ఎస్సీ ఎస్టీ బీసీ లకు వెన్ను దన్నుగా ఉండి... అక్షర యుద్ధం చేసిన వాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాకేష్ రెడ్డి అన్నారు. మంగళవారం భారత రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ 50వ డివిజన్ జులైవాడ సర్కిల్ తో పాటు, హనుమకొండ అంబేద్కర్ స్టార్చ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొని నివాళులర్పించి మాట్లాడు అసమానతలపై అక్షర యుద్ధం చేసిన మహనీయుడి జయంతి దేశ వ్యాప్తంగా ఒక పండగ వాతావరణంలో జరుగుతుందని, పార్టీలకతీతంగా, నాయకులందరూ కొలిచే నాయకుడిగా అంబేద్కర్ విరాజిల్లుతున్నది గుర్తు చేశారు. అణగారిన జీవితాల్లో వెలుగులు నింపడానికి ఆజన్మాంతం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ జయంతి సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు బీఆర్ఎస్ యువ నాయకులు అంకం లక్ష్మణ్, కృష్ణమూర్తి గార్లు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ చేయడం స్ఫూర్తిదాయకమని అభినందించారు.





**జులైవాడలో బి ఆర్ ఎస్** నాయకులు అంకం లక్షణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉత్సవాల్లో స్థానిక కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్, డివిజన్ ప్రముఖులు, బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు కోటేశ్వర్ సీనియర్ నాయకులు వీపీ రెడ్డి, కృష్ణమూర్తి, మహేందర్ రెడ్డి, గుండెకానీ మహేందర్, మాతంగి రమేష్, గునికంటి చందర్, బిక్షపతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీ తెలంగాణ భవన్ లో అంబేద్కర్ జయంతి...

**పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యేలు బంజారా ప్రముఖులు**

**న్యూఢిల్లీ, అక్షర సవాల్ :** భారత రాజ్యాంగ శిల్పి, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగాయి.జయంతి ఉత్సాహానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు మాజీ కేంద్రమంత్రి శ్రీ బలరాం నాయక్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.ఈ



కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్,మాజీ పార్లమెంట్ సభ్యులు రవీంద్ర నాయక్ , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ అధ్యక్షులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ , ప్రధాన కార్యదర్శులు నారాయణ నాయక్ బస్కి నాయక్ , భీముడు నాయక్, హరి ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి ఆలోచనలను అనుసరించి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## రాజ్యాంగ పరిరక్షణకై లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలి

**అంబేద్కర్ స్ఫూర్తితో కుల నిర్మూలన ఉద్యమాలు**

**బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు**

**సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జ.ప్రభాకరరెడ్డి**



**హనుమకొండ ఏప్రిల్ 14 అక్షర సవాల్ :** రాజ్యాంగ పరిరక్షణకై లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా 31 వ డివిజన్ న్యూశాయంపేటసుర్జిత్ నగర్ సిపిఎం కార్యాలయంలో కాలనీవాసులు, పార్టీ నాయకులతో కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం పార్టీ జిల్లా నాయకులు కారు ఉపేందర్ అధ్యక్షతన జరిగిన జయంతి సభలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ కృషి చేశాడని చిన్న వయసులోనే కుల వివక్షతను ఎదుర్కొన్న అంబేద్కర్ కుల వ్యవస్థ నిర్మూలన తోనే వివక్ష అంతమై ఆత్మ గౌరవంతో జీవిస్తారని అంబేద్కర్ భావించారని, భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ అందరికీ సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పించాలని చెబితే అదే రాజ్యాంగం ద్వారా ఎన్నికై రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పరిపాలిస్తున్న పాలకులు ప్రజల హక్కులు అవకాశాలను హరించి వేస్తున్నారని ఆయన అన్నారు. 1948వ సంవత్సరంలోనే కార్మికుల హక్కులకోసం పోరాడి కనీస వేతనాల చట్టం,8 గంటల పని విధానం, మహిళాకార్మికులకు ప్రసూతి సెలవులువంటివాటిని చట్టబద్ధంగా సాధించారని,కేంద్రమంత్రి గా పార్లమెంటులో మహిళ హక్కులకోసం హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెట్టి ఆ బిల్లు పాస్ కాకపోవడంతో తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు, తర్వాత తను రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షుడిగా రాజ్యాంగంలో మహిళలకు ఆస్తి హక్కు వాటా, ఓటు హక్కు, విద్య హక్కు, విడాకులు తీసుకునే హక్కు, మహిళలకు అనేక రక్షణ చట్టాలు పొందు పరిచారని, ప్రభుత్వాలు ఎన్ని మారినా రాజ్యాంగం కల్పించిన హక్కులు సక్రమంగా అమలు చేయకపోవడం వలన సమాజంలో అన్ని రకాల అంతరాలు పెరిగిపోతున్నాయని, మూలిగే నక్కపై తాటి పండు పడ్డ విధంగా నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం, రాజ్యాంగ విలువలపై తీవ్రమైన దాడి జరుగుతుందని, భారత రాజ్యాంగ స్ఫూర్తి అయిన ఫెడరల్ విధానం, లౌకిక ప్రజాస్వామ్యం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, స్వతంత్ర న్యాయ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారని, రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి తీసుకొచ్చి అధ్యక్ష తరహా పరిపాలన కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి రిజర్వేషన్లు లేకుండా చేసి సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారని , భారత రాజ్యాంగ పరిరక్షణకు లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావడం తక్షణ అవసరమని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగ సదానందం, పెండ్యాల లక్ష్మణ్, ఎండి షర్ఫుద్దీన్, దావుపాటి వెంకన్న, చెరుపెల్లి బాబు కొండ సుజాత నేరెళ్ల లక్ష్మి, భాగ్యలక్ష్మి కళ రాములు దారుణ ప్రభాకర్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి రసజ్ఞను సన్మానించిన డిఐఈఓ







**వరంగల్ సిటీ, అక్షర సవాల్ :** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో అత్యున్నత మార్కులు సాధించిన వరంగల్ పోచమ్మ మైదాన్ లోని ఎస్.ఆర్ గర్ల్స్ కళాశాలల విద్యార్థిని దివ్వెల రసజ్ఞను వరంగల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి డిఐఈఓ డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ అభినందించారు. మంగళవారం స్థానిక ఎల్.బి. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో 470 మార్కులకు గాను 465 మార్కులతో అన్ని సబ్జెక్టులలో అత్యధిక మార్కులు సాధించిన రసజ్ఞను శాలువాతో సత్కరించి అభినందించారు. డీఐఈఓ మాట్లాడుతూ పదవ తరగతిలో స్కూల్ టాపర్ గా నిలిచిన రసజ్ఞ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలోనూ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించడం హర్షణీయం అన్నారు. ద్వితీయ సంవత్సరం కూడా మరింత మెళకువతో ఐఐటీలో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలని డిఐఈఓ శ్రీధర్ సుమన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు దివ్వెల పూర్ణచందర్, రామ్ సాయేష్, అధ్యాపకులు కేశవరెడ్డి, రఫీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు ఘన నివాళి

**నర్సంపేటలో పూలమాలలు వేసిన డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్**



**నర్సంపేట, ఏప్రిల్ 14 అక్షర సవాల్:** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి మార్గదర్శకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎస్.ఆర్. యూనివర్సిటీ) డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆడెపు సదానందం, కోశాధికారి సంకినేని కృష్ణ, సహాయ కార్యదర్శి శివసింగ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నీటి దాహార్తిని తీర్చిన మంత్రి సీతక్క

**– ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా**

**– కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు**





**మంగపేట/ఏటూరునాగారం,ఏప్రిల్ 14, అక్షర సవాల్:**వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల నీటి దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం తరపున మంత్రి సీతక్క కృషి చేస్తుంది. ఏటూరునాగారం మండలం గంటలకుంట, మామిడిగూడెం గ్రామాల్లోని ప్రజలు మురుగునీటినే తాగునీరుగా వాడుతున్నారనే అంశంపై స్పందించిన సీతక్క వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో మంగళవారం కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుండ్ల దేవేందర్ వాటర్ ట్యాంకర్ల ద్వారా ఆయా గ్రామాలకు త్రాగునీటి సరఫరాను ట్యాంకర్ల ద్వారా ప్రారంభించారు నీటి కొరత లేకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని అవసరమైతే మంత్రి తన సొంత ఖర్చులతో బోర్లు వేయించడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజ సేవకు పురస్కారం...

**సాగంటి ని అభినందించిన ఎంపీ కావ్య**




**హనుమకొండ, అక్షర సవాల్ :**విద్య ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక సేవా రంగం లో సేవ చేస్తున్న ఐదుగురిని ప్రతి యేటా సేవా పురస్కారం తో సత్కరించడం... లో భాగంగా 2026 సంవత్సరం సామాజిక సేవా రంగం లో తన వంతు బాధ్యతగా సేవ చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న ఎల్ బి విద్యా కళాశాల అధ్యాపకురాలు, ప్రముఖ చిత్ర కారిణి, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ అధినేత డాక్టర్ మంజుల సాగంటికి సేవా పురస్కారం – 2026 అందించారు... ఆమె తనదైన శైలి లో అవసరం ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ, అటు సమాజానికి, ఇటు కళామతల్లికి సేవ చేస్తూ ముందు తరాలకు బాటలు వేస్తుంది... ఆమె అడుగుజాడల్లో ఎందరో చిన్నారులు చిత్రకళలో ముందడుగు వేస్తున్నారు... మున్సిపల్ కార్మికులకు, రోడ్డుకిరువైపులా ఒంటరిగా, ఎలాంటి ఆధారం లేని చిరు వ్యాపారస్తులకు ధైర్యాన్నిస్తూ చేతనైనా సాయం చేయడం, వరదల కారణంగా నివాసాలు లు కోల్పోయిన వారికి నిత్యావసర సరుకులు, చలికాలంలో నివాసాలు లేని వారికి దుప్పట్లు, పాలు, చీరలు పంపిణీ, పరీక్షల సమయం లో ఎస్ఎస్సి విద్యార్థులు స్నాక్స్ పంపిణీ, కాహువుకున్న స్కూల్ కి కనీస అవసరాలు తీర్చడం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న తనకు ఈ అవార్డు ఇవ్వడం ఆనందకరం అని సంతోషం వ్యక్తం చేసారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్లా మహేందర్,వరంగల్ ఎం పి కడియం కావ్య సాగంటి కి పురస్కారం అందజేసి అందజేసి అభినందించారు.

## పుజారి విజయ్ మరణం.. వీడిన మిస్టరీ...

**ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి ..**

**కేసీ కెనాల్ లో ఆయన ద్విచక్ర వాహనం లభ్యం..**

**గట్ల కనపర్తి లో అలముకున్న విషాదఛాయలు...**



**హనుమకొండ ఏప్రిల్ 14 అక్షర సవాల్ :**హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్ల కానిపర్తి గ్రామానికి చెందిన పూజారి విజయకుమార్ ప్రమాదవశాత్తు ఎస్ ఆర్ ఎస్ పి కాలువలో పడి మరణించినట్లు ధృవ పడింది. ప్రతిరోజు ఆయన నడిపే ద్విచక్ర వాహనం గుండ్లసింగారం శివారులోని కాకతీయ కాలువలో లభ్యమయింది. ప్రధాన కాలువలో నీరు నిలిచిపోవడంతో మృతుడు విజయ్ కి సంబంధించిన ఈ వాహనం కాలువలో బయటపడింది. కాకతీయ యూనివర్సిటీ ఎస్ఐ. బి. విజయ్ కుమార్ నేతృత్వంలో బంధుమిత్రులు, బాటసారుల సహాయ సహకారాలతో టీస్ 03 ఇ యు 2731 ద్విచక్ర వాహనాన్నీ కాకతీయ యూనివర్సిటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కె.సీ .కెనాల్ కట్టపై నుండి విజయ్ వాహనంపై వెళ్తుండగా పశువులు, వాహనాలు అడ్డు రావడంతో ప్రమాదవశాత్తు ఆయన వాహనంతో సహా కాలువలో పడి మృతి చెందినట్లు నిర్ధారణ అయింది. తమ పిల్లల చదువుల కోసం హనుమకొండ కృష్ణ కాలనీలో నివాసం ఉంటున్న జర్నలిస్టు పూజారి విజయకుమార్ గౌడ్ (50 ) గత నెల మార్చ్ 24 మంగళవారం రోజున ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అదే రోజు కుటుంబ సభ్యులు కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అదృశ్యం కేసు నమోదు చేసి కేయూ పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ . రవికుమార్ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్న క్రమంలో 27 శుక్రవారం రోజున గీసుకొండ మండలం మొగిలిచర్ల సమీపంలోని ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ లో ఆయన మృతదేహం లభించింది. విజయ్ మృతదేహానికి ఎంజీఎం ఆసుపత్రిలో పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అదే రోజు విజయ్ మృతదేహానికి ఆయన స్వగ్రామం గట్ల కానిపర్తి గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. 2026 ఏప్రిల్ 14 మంగళవారం రోజున కేయూ పోలీసులు కేసీ కెనాల్ లో ఆయన ద్విచక్ర వాహనాన్ని గుర్తించి పెద్దమనుషులు,పంచుల సమక్షంలో బయటికి తీశారు. అక్కడ లభించిన ఆనవాళ్ళ ప్రకారం పశు వులు, ఇతర వాహనాలు ఎదురు రావడం వల్లే ద్విచక్ర వాహనంపై వెళ్తున్న విజయ్ కుమార్ ప్రమాదవశాత్తు వాహనంతో సహా కాలువలో పడి మరణించినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే, ఆయన వాడే సెల్ ఫోన్9440149039 మాత్రం ఇంకా లభించలేదు. మరపురాని మనిషి.. పూజారి విజయ్ ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించడాన్ని బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు.



అర్ధాంతరంగా అసువులు బాసిన ఆయన మృతి మిత్రులందరిని శోకసముద్రంలో ముంచింది. ఆయన ద్విచక్ర వాహనానికి ఎదురుగా వచ్చిన పశువులు, ఇతర వాహనాలు ఆయనను పొట్టన పెట్టుకున్నాయని కుటుంబ సభ్యులు, మిత్రులు వాపోతున్నారు.

## గీసుగొండలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**గీసుగొండ, ఏప్రిల్ 14 అక్షర సవాల్:** గీసుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి పోలు రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచులు కోలా కుమార్ స్వామి, మేకల యాకబ్, దౌడు బాబు, మాజీ సొసైటీ డైరెక్టర్ దౌడు సునీల్, వార్డు మెంబర్లు పసుల యుగంధర్, పాకనాటి మధు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పసుల రాజేందర్, మాజీ వార్డు మెంబర్ దౌడు రాజేష్, రామ కుమారస్వామి, పశువుల శివ నారాయణ, టైగర్ రాజు, చలపర్తి వరుణ్, కంకణాల మల్లేశం, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

## రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

**మేయర్ గుండు సుధారాణి**

**కలెక్టర్ తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళి**





అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ చా హత్,మేయర్ సుధారాణి.

**వరంగల్,ఏప్రిల్ 14 అక్షర సవాల్ :**భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్,బల్దియా ఇన్చార్జి కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తో కలిసి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డా. అంబేద్కర్ గారి ఆలోచనలు, రాజ్యాంగ పరిరక్షణకు చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం, ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోని అరైవ్ అలైవ్ కార్యక్రమంలో మేయర్, కలెక్టర్ పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి.హెచ్.ఓ రమేష్, పి.ఆర్.ఓ ఆయుబ్ అలీ, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాదేకర్, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఎం.హెచ్.ఓ డా. రాజేష్, జేఏసీ అధ్యక్షులు బోట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి బాకం సంతోష్, గౌరవ అధ్యక్షులు ఎల్పుల ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితోనే మహిళా రిజర్వేషన్ల అమలు

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**హైదరాబాద్:** మహిళలకు సమానత్వ హక్కు కోసం పోరాడిన మహనీయుడు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టబోతోందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ బిల్లుకు మద్దతు తెలపాలని కోరారు. ఈరోజు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల ప్రజల వెలుగు రేఖ: అంటరానితనాన్ని పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటివేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మేధావి. భారత ప్రజాస్వామ్యానికి దిక్సూచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్. అణగారినవర్గాల ఆత్మగౌరవ సూచిక అంబేద్కర్ అంటూ ఐక్యరాజ్యసమితి ప్రశంసించిందంటే అంబేద్కర్ ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ నిత్యం స్మరించుకోవాల్సిన మహనీయుడు అంబేద్కర్.ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టి కిరోసిన్ దీపాల వెలుగుల్లో కష్టపడి చదువుకుని ప్రపంచమే గర్వించే స్థాయిలో గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేధావి అంబేద్కర్. మన పొరుగు దేశాలతోసహా ప్రపంచంలోని ఎన్నో దేశాల్లో ప్రజాస్వామ్యానికి భంగం కలుగుతూ రాచరిక పాలన కొనసాగుతున్న పరిస్థితుల్లో, 140 కోట్ల భారత్ నేడు అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా వర్ధిల్లుతుందంటే అది అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగమే. స్త్రీ సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు. అంబేద్కర్ స్ఫూర్తితోనే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని నరేంద్రమోదీ ప్రభుత్వం నిర్ణయించింది. పార్లమెంట్ లో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ఈ బిల్లుకు మద్దతివ్వాలని కోరుతున్నా.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు...

**ఘనంగా నివాళులర్పించిన పోలీస్ కమిషనర్**




**కరీంనగర్:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో వేడుకలను అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. సమానత్వం, న్యాయం మరియు సౌభాతృత్వం ప్రాతిపదికన సమాజాన్ని స్థాపించడానికి ఆయన చేసిన నిరంతర పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడాలని సి.పి. గౌష్ ఆలం స్పష్టం చేశారు. ప్రతి పౌరుడికి, ముఖ్యంగా అణగారిన వర్గాలకు హక్కులు అందేలా చూడటం మన బాధ్యత అని అన్నారు. ప్రజా సేవకులు అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని చిత్తశుద్ధితో, సామాజిక స్పృహతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, జానిమియా, కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సరిలాల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిద్దాం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్:** ప్రతి వాహనదారుడు తన వ్యక్తిగత బాధ్యతగా గుర్తించి బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగం రెండవ రోజైన నేడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపిఎస్ కె. ఆర్. నాగరాజు వరంగల్ పోలీస్ కమిషనర్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని స్థానిక యువత చేత ప్రమాణం చేయించారు. ప్రతి ఒక్కరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, యువత వేగంగా వాహనాలు నడపటం తో పాటు మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని వర్ధన్నపేట శాసనసభ్యులు యువతకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ట్రాఫిక్ ప్రమాదాల సంఖ్య తీవ్రస్థాయిలో ఉందని, రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య, ప్రస్తుతం జరిగిన హత్యల సంఖ్య కన్న తొమ్మిది రెట్లు అధికమని. ముఖ్యంగా ఈ రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ఎంతో భవిష్యత్తు వున్న యువత మరణిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం యువత వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడమేనని, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, " నో హెల్మెట్ నో ఎంట్రీ " నినాదంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకై చేపట్టాల్సిన చర్యలు గ్రామాల్లో గ్రామస్తులు తీర్మానాలు చేసుకోవడశీతో పాటు వరంగల్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 451గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా తమ గమ్యస్థాలకు చేరుకోవాలని సీపీ తెలిపారు. అంతకు ముందు పోలీస్ కమిషనర్ తో పాటు, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్, హన్మకొండ ఏసీపీ లు సత్యనారాయణ, నర్సింహారావు, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, హన్మకొండ, సుబేదారి, కేయుసి ఇన్స్ స్పెక్టర్లు శివకుమార్, రంజిత్ కుమార్, రవికుమార్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తడ్కపల్లి గ్రామం లో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట:** రాష్ట్ర ప్రజలందరికి డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు. ఎన్నో ఎళ్లుగా ఉన్న లోటు నేటితో తీరిపోయింది తడకపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉంది.ఇచ్చిన మాట ప్రకారం సాయి ఆయన కుమారుడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేసినందుకు వారిని అభినందిస్తున్నా.గ్రామం మొదటిలోనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉంది. ఎవరు గ్రామానికి వచ్చిన మొదట ఆహ్వానం పలికేది అంబేద్కర్ అంబేద్కర్ స్ఫూర్తిని రగిలించే విధంగా గ్రామంలో ఆయన జయంతి రోజున విగ్రహం ఏర్పాటు చేయడం చాలా చాలా సంతోషం.కొంతమంది అనుకున్నట్లు అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే నాయకుడు కాదు,ఆయన అందరివాడు కొంతమంది కావాలనే ఆయన్ను ఒక వర్గానికి ఆపాదించే కుట్రచేస్తున్నారు. భారతదేశం ప్రపంచంలో అదిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా ఎదుగుతుంది అంటే అది అంబేద్కర్ రచించిన స్ఫూర్తి. అమెరికాలాంటి దేశంలోనే మహిళలకు ఓటు హక్కు రావాలంటే దశాబ్దాల కాలం పట్టింది కానీ మన దేశానికి స్వతంత్ర్యం వచ్చిన వెంటనే..రాజ్యాంగం ద్వారా ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి బాబాసహేబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్.నేటి యువత అంబేద్కర్ స్ఫూర్తిగా



తీసుకోవాలి..పేదరికం అనేది చదువుకోవడానికి అడ్డు రాకోడదని అంబేద్కర్ చూసి నేర్చుకోవాలి అంబేద్కర్ మంచి జీవితం అనుభవించాలంటే..విదేశాల్లో ఎక్కడైనా స్థిరపడేవారు కానీ దేశంలోని అణగారిన వర్గాల కోసం పోరాడి విజయం సాధించిన మహోన్నతవ్యక్తి అంబేద్కర్.అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలను రాష్ట్రంలో ముందుకు తీసుకుపోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం అలివికానీ హామీలు ఇచ్చి,గదెనెక్కి, ఏమిచేయలేక చేతులు ముడుచుకుని కూర్చుంది.చదువుకున్న పిల్లలకు 10వ తరగతి పాస్ అయితే రూ.10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.25 వేలు, డిగ్రీ పాస్ అయితే రూ.1లక్ష, పీజీ పాస్ అయితే రూ.2 లక్షలు ఇస్తామని చెప్పి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను నమ్మించి మోసం చేశారు.ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో సర్టిఫికెట్లు రాకా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు చూస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు ఒక్క రూపాయికూడా ఇవ్వంలేదు.ఆనాడు కేసీఆర్ ఒక్కో విద్యార్థికి రూ.20లక్షలు ఇచ్చి విదేశాల్లో చదివించారు.దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే..సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టిన ఒకేఒక్క నాయకుడు మన కేసీఆర్. ఈ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున్న కేసీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేస్తే..ఇది కేసీఆర్ పెట్టించుండు అని రేవంత్ రెడ్డి దానికి తాళం వేపించి పెట్టిండు.కనీసం అంబేద్కర్ కు దండ కూడా వేయని సంకుచిత మనస్తత్వం ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డి.ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం యువత ఆన్‌లైన్ గేమ్ ఆడి జీవితాలు నశనం చేసుకోవద్దు. బెట్టింగులు ఆడి డబ్బులు వృదా చేసుకోవద్దు.డ్రగ్స్, మత్తుపదర్థాలకు వ్యసనాలుకు భానిసలు కాకుండా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో ముందుకు సాగండి.

# కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ

**: కేటీఆర్ కీలక ప్రకటన**

వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే పోరాటాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.ఏప్రిల్ 20న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకానున్నారని కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించబోతున్నట్టు వెల్లడించారు. మే, జూన్ నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై తొలుత దృష్టి సారించబోతున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన



డిక్లరేషన్లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే హామీలు ఇచ్చారో, తిరిగి అదే ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయాల కోసమే వాడుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ పార్లమెంటుకు వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆయనకు భారతరత్న ఇవ్వడంలోనూ, పార్లమెంటులో ఫొటో పెట్టడంలోనూ కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా గేట్లు వేస్తే, తాము హెచ్చరించిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు మోసపోయారని, వెయ్యికి పైగా గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందని అన్నారు.

## నన్ను కూడా ఇరికించాలని చాలా ట్రై చేశారు... వాళ్ల వల్ల కాలేదు: జగ్గారెడ్డి


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటుగా స్పందించారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ నేతల ఆరోపణలకు ఎలాంటి విలువ లేదని కొట్టిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణకు జరిగే అన్యాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, అది జీర్ణించుకోలేకనే బీజేపీ నేతలు ఆయన్ని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న భూ దందాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. గతంలో తనపై కూడా ఇలాంటి ఆరోపణలు చేశారని, అయితే ఎలాంటి ఆధారాలు చూపించేకపోయారని ఎద్దేవా చేశారు. ఆ తర్వాత కూడా తనను ఎక్కడో ఒకచోట ఇరికించాలని తెగ ట్రై చేశారని... కానీ, సాధ్యం కాకపోవడంతో చాలా నిరాశ చెందారని




అన్నారు. సమస్యల ప్రాతిపదికన చర్చించకుండా కేవలం బురదజల్లడమే లక్ష్యంగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని, ఇది సరికాదని ఆయన హితవు పలికారు. రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం రాష్ట్ర ప్రయోజనాల కోసమని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు అండగా ఉంటాయని జగ్గారెడ్డి పునరుద్ఘాటించారు.

## కరవు ఏర్పడితే దానికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

**: జీవన్ రెడ్డి**



తెలంగాణలో భవిష్యత్తులో కరవు పరిస్థితులు ఏర్పడితే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి హెచ్చరించారు. జగిత్యాలలో బీఆర్ఎస్ నేత హరిచరణ్ రావు నివాసంలో జరిగిన భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రాణహిత జలాల వినియోగానికి తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుత సాగునీటి అవసరాలకు మేడిగడ్డ ప్రాజెక్టును తక్షణమే పునరుద్ధరించడం ఒక్కటే మార్గమని సూచించారు. ఇప్పటికే మూడు వ్యవసాయ సీజన్లు గడిచిపోయాయని, జాప్యం చేస్తే రైతులకు తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ స్ఫూర్తిప్రదాత అని, మేడిగడ్డలో చిన్న సాంకేతిక లోపాన్ని అడ్డం పెట్టుకుని ఆయనను దోషిగా చిత్రీకరించడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేడిగడ్డ పనులు పూర్తి చేయకపోతే రాబోయే కరవుకు కాంగ్రెస్ పార్టీయే జవాబుదారీ కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## స్నేహితుల దాడిలో యువకుడి మృతి...

**హైదరాబాద్:** పాతబస్తీలో హత్య కేసు నమోదయింది. తలబ్కట్టా ప్రాంతంలో స్నేహితుడి దాడిలో గాయపడిన సయ్యద్ అబ్దుల్ ఖాదర్ అలీ (వయస్సు 20 సంవత్సరాలు, వృత్తిరీత్యా ఆటో డ్రైవర్) చికిత్స పొందుతూ మృతి చెందాడు. సయ్యద్ అబ్దుల్ ఖాదర్ అలీ ప్రతిరోజూ తన స్నేహితులతో కలిసి గంజాయి, మద్యం సేవించేవాడు. ఈరోజు అతని స్నేహితుడు ఖాదర్ ఇంటికి వచ్చాడు. గొడవ జరుగుతున్నప్పుడు ఖాదర్ తన స్నేహితులతో కలిసి గంజాయి సేవించాడు. స్నేహితుల దాడిలో మృతుడు ఖాదర్ గాయపడి కిందపడిపోయాడు. స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఖాదర్ మరణించాడు. హత్య జరిగినట్లు సమాచారం అందుకున్న భవానీ నగర్ పోలీసులు ఆసుపత్రికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. భవానీ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## అంబెద్కర్ జయంతి బీజేపీ నేతల నివాళులు

**హైదరాబాద్:** అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని లాలాపేట లోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి , బిజెపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ వర్కర్లను శాలువాలతో సత్కరించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేసే విధంగా ప్రవర్తిస్తుందని, పేరుకు మాత్రమే రాజ్యాంగాన్ని చేతిలో ధరిస్తారని మండిపడ్డారు. కాంగ్రెస్‌ఏతర పార్టీల అధికారంలో అంబేద్కర్ కు భారతరత్న వరించిందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో అంబేద్కర్ ను గౌరవించే విధంగా ఆయన చదివిన తిరిగిన ప్రదేశాలను పంచ తీర్థలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలను రిజర్వేషన్లు కల్పించిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి మహనీయుని ఆశయాలు కొనసాగే విధంగా రాష్ట్ర ప్రజలు ముందుకు వెళ్లాలని కోరారు.

## బాబా సాహేబ్ కు సిఎం చంద్రబాబు నివాళి

**తాడేపల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, , లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, పలువురు నేతలు పాల్గొన్నారు.

## అసమానతలపై అక్షర యుద్ధం చేసిన

# మహాయోధుడు అంబేద్కర్








- మొదటి పేజీ తరువాయి
అందించి, పౌరులందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం కల్పించిన దార్శనికుడు అంబేద్కర్. విద్య, సంఘటితం, ఉద్యమించు అనే మహామంత్రాన్ని అందించి బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం నింపారన్నారు. న్యాయశాస్త్ర కోవిదుడు, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, సంఘ సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా వెలుగొందిన అంబేద్కర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన కలలు కన్న సమతా భారతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, ఈ జయంతి సందర్భంగా యువత అంబేద్కర్ జీవితాన్ని, రచనలను చదివి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు . కుల, మత, లింగ వివక్ష లేని సమాజ నిర్మాణమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పునరుద్ఘ టించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు లావుడియా రాజు నాయక్, బానోతు రామన్న నాయక్, సిపిఎం జిల్లా నాయకులు వీరన్న నాయక్, ఎల్ హెచ్ పి ఎల్ ఎచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్, భుక్య శ్రావణ్ నాయక్, రమేష్ నాయక్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి వేళ "అరైవ్ అలైవ్" సందేశం

## రోడ్డు భద్రతపై గీసుగొండలో భారీ అవగాహన కార్యక్రమం

**గీసుగొండ, ఏప్రిల్ 14 అక్షర సవాల్:** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గీసుగొండ కేంద్రంలో "అరైవ్ అలైవ్" క్యాంపెయిన్‌లో భాగంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కింద జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, యువజన నాయకులు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా



పాటించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న అందరితో ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలనే ప్రతిజ్ఞ చేయించబడింది. కార్యక్రమంలో గీసుగొండ ఎస్‌హెచ్‌ఓ పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై కీలక సూచనలు అందించారు. రోడ్డు భద్రతే జీవిత భద్రత అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**గుగులోత్ వినోద రవీందర్ నాయక్**

**వరంగల్,ఏప్రిల్ 14 అక్షర సవాల్ :** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పెద్దతండ సర్పంచ్ ఉప సర్పంచ్ గుగులోతు వినోద రవీందర్ నాయక్ లు అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయానికి ప్రతీక, భారత రత్న డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ గుగులోత్ వినోదరవీందర్ నాయక్ లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేదరికం నుంచి ప్రారంభమైన ఒక జీవిత ప్రయాణం...అవమానాలు ఎదుర్కొన్న ఒక బాలుడు...చదువును ఆయుధంగా తీసుకొని... దేశాన్ని మార్చిన మహానుభావుడు!మనకు ఈ రోజు ఉన్న హక్కులు...స్వేచ్ఛ... సమానత్వం... ఓటు హక్కు...ఇవి అన్నీ ఆయన చేసిన పోరాటం ఫలితం.బడుగు బలహీన వర్గాలకు గౌరవం...మహిళలకు హక్కులు...ప్రతి మనిషికి సమానత్వం --- ఇవన్నీ ఆయన కలలు కాదు...మన దేశంలో నిజం చేసిన విప్లవం!"శిక్షణ పొందండి, సంఘటితమవండి, పోరాడండి"ఈ ఒక్క సందేశం మన జీవితాలను మార్చగలదు. ఆయనను స్మరించుకోవడం



మాత్రమే కాదు...ఆయన ఆలోచనలను మన జీవితంలో అమలు చేయడమే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ గ్రామ సిబంది గ్రామ పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## ఈ దేశానికి మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్

# రెండు కళ్లలాంటి వారు

- మొదటి పేజీ తరువాయి
నిలబడే ప్రభుత్వం మాది. చెప్పిన మాట ప్రకారం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేసి చూపించిన రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే. కులగణన చేస్తామని చెప్పాం. చేసి చూపించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. మంచి పనికి తెలంగాణ ప్రభుత్వం ముందుంటుంది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన మాటలు ఆచరణలోకి రావాలంటే మన సీట్లను సాధించుకోవాలి. అప్పుడే మన హక్కుల కోసం మాట్లాడగలం. మేధావులు ఆలోచన చేయాలి" అని కోరారు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు కల్పించవచ్చని మార్గదర్శకం చేసిన మహానాయకుడు అంబేద్కర్రు. విద్య ఒక్కటే అన్ని సమస్యల నుంచి మనల్ని విముక్తి చేస్తుందని, జీవితాల్లో వెలుగులు నింపుతుందని,సమాజంలో సరైన గౌరవం దక్కుతుందని బలంగా విశ్వసించారు. అంబేద్కర్ ఆలోచనే ప్రజాపాలన విధానం. రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మగాంధీ ప్రపంచ దేశాలకు చాటిచెబితే, ఆ దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించవచ్చని నిరూపించిన వారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్. ఈ దేశానికి మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ జోడించిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర



ఏర్పాటు సాధ్యమైంది. తెలంగాణ ఉద్యమంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలే ముందు భాగంలో నిలిచి పోరాటం చేశారు. ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన గద్దరన్న, మారుమూల పల్లెల్లో జయ జయహే తెలంగాణను మారుమోగించిన అందెశ్రీ ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. దళిత, గిరిజన సామాజిక వర్గానికి మంత్రిపదవులు, ఇతర పదవులు, అధికారులకు ప్రాధాన్యత విషయాల్లో గత ప్రభుత్వాలకు, ప్రజాప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతను పోల్చుకోవాలని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలోనే అత్యధిక ప్రాధాన్యత దక్కిందని అనేక ఉదాహరణలు చెప్పారు. కులాల మధ్యన విభజన జరుగుతుందని, సమాజంలో మరింతగా అంతరాలు పెరుగుతున్నాయని ఆలోచన చేసి ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. దేశానికి భవిష్యత్తును అందించే దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల పేదలకు నాణ్యమైన విద్య అందడం లేదని, నాణ్యమైన విద్యను అందించడానికి అంబేద్కర్ గారి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. "రాష్ట్రంలో ఇచ్చిన 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లలో అత్యధికంగా దళితులకు ఇచ్చాం. 67 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నియమిస్తే అందులో 87 శాతం ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఉద్యోగాలొచ్చాయి. సివిల్ సర్వీసెస్ లో ప్రోత్సహించాలని రాజీవ్ గాంధీ అభయహస్తం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఒకవైపు అప్పులు, తప్పులను సవరిస్తూనే రాష్ట్రంలో పరిపాలనను చక్కబెడుతూ ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి అందించాలన్న మంచి లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఈ ప్రభుత్వం మనది. ప్రజల కోసం అందిస్తున్న ప్రజాపాలనను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉంది" అని ముఖ్యమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# గులాబీ దళం రివర్స్ గేర్..

- మొదటి పేజీ తరువాయి
గుర్తింపు ఏర్పడింది. అయితే 2022 డిసెంబర్ 9న పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చుతూ జాతీయ రాజకీయాల్లో అడుగుపెట్టాలనే లక్ష్యంతో కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా విస్తరించాలనే ఉద్దేశంతో పలు రాష్ట్రాల్లో పర్యటనలు చేసి రైతు అజెండాను ముందుకు తెచ్చారు. అయితే ఈ మార్పు తర్వాత పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధికారాన్ని కోల్పోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కకపోవడం వంటి పరిణామాలు పార్టీని వెనక్కి నెట్టాయి. ఉపఎన్నికల్లో కూడా ఆశించిన ఫలితాలు రాకపోవడం, కేడర్‌లో అసంతృప్తి పెరగడం గమనార్హం. బీఆర్ఎస్‌గా మారిన తర్వాత తెలంగాణ సెంటిమెంట్ దూరమైందని, ప్రజలు పార్టీ నుంచి దూరమయ్యారనే అభిప్రాయం బలపడుతోంది. గులాబీ జెండా, టీఆర్ఎస్ పేరుతో ఉన్న అనుబంధాన్ని కోల్పోవడం రాజకీయంగా నష్టమేనని పార్టీ లోపలే చర్చ జరుగుతోంది. ఇక పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ చర్చను మరింత వేడెక్కించాయి. మంచిర్యాల జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పార్టీ పేరు మార్పుపై కేడర్ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో ఎప్పుడూ ఈ అంశంపై మాట్లాడని ఆయన ఇప్పుడు స్పందించడం వెనుక వ్యూహం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీని తిరిగి టీఆర్ఎస్‌గా మార్చితే జాతీయ రాజకీయాల నుంచి కొంత దూరం కావాల్సి వస్తుందని, రాష్ట్ర రాజకీయాలపైనే దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవల చోటుచేసుకున్న వివిధ పరిణామాలు కూడా పార్టీకి ప్రతికూలంగా మారాయి. అగ్ని ప్రమాదాలు, అకాల వర్షాలు, పలు వివాదాలు, నిరుద్యోగ సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై వచ్చిన విమర్శలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచాయి. ఎన్నికల్లో వరుస పరాజయాలు పార్టీపై ప్రభావం చూపించాయి. జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని చేసిన ప్రయత్నాలు కూడా ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో పార్టీ భవిష్యత్తుపై కీలక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇదే సమయంలో కవిత కొత్త పార్టీ స్థాపనకు సిద్ధమవుతున్నారనే ప్రచారం కూడా రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తోంది. ఈ నెల 25న పార్టీని ప్రకటించే అవకాశముందని సమాచారం రావడంతో బీఆర్ఎస్ కేడర్‌లో కొత్త చర్చ మొదలైంది. ఒకవైపు కొత్త పార్టీ ప్రభావం, మరోవైపు ఇప్పటికే ఉన్న అసంతృప్తి మధ్య పార్టీ పేరు మార్పు అంశాన్ని ముందుకు తెచ్చారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కేడర్ దృష్టి మరల్చేందుకు లేదా ఐక్యతను కాపాడేందుకు ఈ వ్యూహం ఉపయోగపడుతుందా అనే కోణంలో కూడా విశ్లేషణ జరుగుతోంది. మొత్తానికి బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్‌గా మారుతుందా లేదా అనే ప్రశ్నకు సమాధానం పార్టీ అధినేత తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉంది. పేరు మార్పు ద్వారా పాత వైభవాన్ని తిరిగి సాధించగలదా? లేక ఇది కేవలం వ్యూహాత్మక చర్చగానే మిగిలిపోతుందా? అన్నది రాబోయే రోజుల్లో స్పష్టతకు రానుంది.

# ఆర్టీసీ సమ్మె పై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి

- మొదటి పేజీ తరువాయి
పూర్తి స్థాయిలో కుదురకముందే మార్చ్ 16, 2024న లోకసభ ఎన్నికల షెడ్యూల్ రావడంతో జూన్ 6 వరకు సుదీర్ఘంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని వివరించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు మహా లక్ష్మీ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి, ఆర్టీసీ సేవలను బలోపేతం చేసినట్లు మంత్రి తెలిపారు. ఒకప్పుడు ఉనికికే ప్రశ్నార్థకంగా ఉన్న ఆర్టీసీ, ప్రస్తుతం 90కి పైగా డిపోలు లాభాల్లో నడుస్తున్నాయని వెల్లడించారు.ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం ఈ మూడు అంశాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రభుత్వ విలీనంపై సంస్థ మరియు ఉద్యోగుల అంశాలు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులపై కమిటీ సమగ్ర అధ్యయనం అవసరమని చెప్పారు.ప్రస్తుతం ఆర్టీసీ క్రమంగా కోలుకుంటున్న సమయంలో సమ్మె నిర్ణయం సరైంది కాదని, ఇది సంస్థకు మరియు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుందని విజ్ఞప్తి చేశారు.ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీకి అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. గతంలో రూ.1205 కోట్లుగా ఉన్న పీఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు తగ్గించామని, రూ.690 కోట్లుగా ఉన్న సిసిఎస్ బకాయిలను రూ.300 కోట్లకు తగ్గించామని చెప్పారు.ఇప్పటి వరకు 2978 కొత్త బస్సులను ప్రవేశపెట్టడంతో పాటు, 1134 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. కొత్త ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షలు పూర్తయ్యాయని, త్వరలోనే వారు విధుల్లోకి రానున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి

- మొదటి పేజీ తరువాయి
ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేద్దాం..**

కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రోడ్డు భద్రతకు కీలక అడుగు

**'గో స్లో' బోర్డుతో ప్రమాదాలకు చెక్**

**ప్రాణ రక్షణే లక్ష్యంగా పోలీసుల చొరవ**

**-- వాహనదారుల్లో అవగాహన పెంపు**

గీసుగొండ, ఏప్రిల్ 14 । **అక్షర సవాల్ ప్రతినిధి:** రోడ్డు ప్రమాదాల నివారణకు, వాహనదారుల్లో అప్రమత్తత పెంచేందుకు పోలీసులు మరో కీలక చర్య చేపట్టారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతంలో 'గో స్లో' హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి




సారించారు. ఈ బోర్డు ద్వారా వేగ నియంత్రణ అవసరాన్ని స్పష్టంగా తెలియజేస్తూ, వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాలనే సందేశాన్ని అందిస్తున్నారు. చిన్న నిర్లక్ష్యం ప్రాణ నష్టానికి దారితీస్తుందని, అందుకే రోడ్డు వినియోగదారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం వైపు ఇది చిన్నదైనా ప్రభావవంతమైన ముందడుగుగా స్థానికులు అభినందిస్తున్నారు.

# అంబేద్కర్ ఆశయాలే గ్రామాభివృద్ధికి పునాది

## గీసుకొండలో సామాజిక ఐక్యత సందేశం

### 135వ జయంతి వేడుకలు ఘనంగా

### వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయక కార్యక్రమం

**గీసుకొండ, ఏప్రిల్ 14 అక్షర సవాల్:** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గీసుకొండ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. సమానత్వం, న్యాయం, హక్కుల సాధన అనే అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ జరిగిన ఈ కార్యక్రమం భావోద్వేగపూరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా సమాజాన్ని సమానత్వం వైపు నడిపించిన మహానాయకుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను మాటల్లో కాదు, ఆచరణలో జీవించడమే నిజమైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు సమానత్వ భావనతో ముందుకు సాగితేనే అంబేద్కర్ కలల సమాజం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ వీరగోని రాజకుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో పూర్తిస్థాయిలో అమలుకావాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామ పాలనాధికారిగా తాను అంబేద్కర్ చూపిన మార్గంలో పారదర్శకత, సమానత్వం, ప్రజా హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. యువత విద్య, చైతన్యం, హక్కుల సాధనలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రామకుమార స్వామి, ప్రధాన కార్యదర్శి వీరగోని శ్యామ్ గౌడ్, కోశాధికారి పసుల శివనారాయణ, వైస్ ప్రెసిడెంట్ వీరగోని దేవేందర్ గౌడ్, పాకనాటి మధు, సెక్రటరీ పసుల సంపత్, తాటి రాజు, చీఫ్ అడ్వైజర్స్ కోల కుమారస్వామి, పొగాకు కుమారస్వామి, చాడ సంజీవరెడ్డి, అడ్వైజర్స్ కోట ప్రమోద్, కోల ప్రదీప్ గౌడ్, కర్నకంటి సత్యనారాయణ, షటిల్ కన్వీనర్స్ ఇనుముల ప్రభాకర్, యాదగిరి గిరిధర్, యోగ కన్వీనర్ ముల్క సత్యనారాయణ, అడప సాంబశివరావు, అభినవ్, ఈసీ మెంబర్స్ అయిత నరసయ్య, కర్నకంటి బ్రహ్మచారి, పోలీస్ బాబురావు, గోపి, కందికొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యుల భారీ సంఖ్యలో హాజరుకావడంతో కార్యక్రమం ఒక శక్తివంతమైన సామాజిక ఐక్యత వేదికగా నిలిచింది. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.





# దేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు అంబేద్కర్

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత: మాదాసి శ్రీధర్





**ఆత్మకూరు, ఏప్రిల్ 14 । అక్షర సవాల్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా నిలబెట్టిన మహనీయుడని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ పేర్కొన్నారు. అంబేద్కర్ సకల జనుల సౌభ్రాతృత్వం కోరిన మహోన్నత వ్యక్తిత్వమని, తన జీవితాన్ని అణగారిన వర్గాల హక్కుల సాధనకే అంకితం చేశారని కొనియాడారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ ఆర్. సంతోష్ కుమార్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు, ఇతర స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాదాసి శ్రీధర్, అంబేద్కర్ మానవాళికి సమాన హక్కులు అందించిన మహనీయుడని, ముఖ్యంగా బలహీన వర్గాలకు రాజ్యాంగబద్ధ రక్షణ కల్పించిన దూరదృష్టి నాయకుడని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ఆధారంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ, మండలిలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని తెలిపారు. అయితే బీసీ హక్కుల అమలులో బీజేపీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని, నియంతృత్వ ధోరణుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించాల్సిన సమయం వచ్చిందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బయ్య కుమార్ స్వామి, మండల వర్కింగ్ అధ్యక్షులు బరుపట్ల కిరీటి, పరికరాల వాసు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, దళిత సంఘ నాయకుడు మహేందర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు జేపాల్, ఓబీసీ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఎరుగొండ రవీందర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ రమేష్, కాంగ్రెస్ నాయకులు రేవూరి జలంధర్ రెడ్డి, అలువాల రవి తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండగలా అంబేద్కర్ జయంతి వేడుకలు

## నల్లబెల్లి మండలంలో ఘనంగా 135వ జయంతి

## దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహణ

**నల్లబెల్లి, ఏప్రిల్ 14 । అక్షర సవాల్:** మండల కేంద్రంలోని గ్రామ సచివాలయ ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కనుల పండగలా ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని దళిత విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదని, ఆయన మహోన్నత శక్తి అని వక్తలు పేర్కొన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ కారణంగానే దేశ ప్రజలు స్వేచ్ఛా వాతావరణంలో జీవించగలుగుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రకాష్, బానోత్ సారంగపాణి, పరికి రత్నం, గుమ్మడి వేణు, చింతకింది కుమారస్వామి, మాలో చరణ్ సింగ్, బత్తిని మహేష్, మాసం పెల్లి అఖిల్, కొండి అశోక్, తడక వినయ్ గౌడ్, పెరుమాళ్ళ కోటి, సట్ల శ్రీనివాస్, రాజారాం తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, దళిత సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# జయగిరిలో సమగ్ర సామాజిక ఐక్యత కార్యక్రమం

## గ్రామ నేతల సమక్షంలో ఘనంగా పాల్గొని





**హసనపర్తి, ఏప్రిల్ 14 అక్షర సవాల్:** జయగిరి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, ఉపసర్పంచ్ భూక్యా అరుణ్ కుమార్ మరియు అంబేద్కర్ మహాజన సంఘశీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ రేణికుంట్ల అశోక్ గార్ల ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, అంబేద్కర్ వాదులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు పల్లె దయాకర్, మాజీ సర్పంచ్ రేణుకుంట్ల అశోక్, మాజీ జడ్పీటీసీ కొత్తకొండ సుభాష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పంజాల కుమారస్వామి, టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు రేణికుంట్ల భిక్షపతీ తదితరులు హాజరయ్యారు. వార్డు మెంబర్లు, మహిళా నాయకులు బుర్ర మమత గౌడ్, ఎర్ర అహల్య, బత్తిని అనూష, ఆశ వర్కర్లు కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు రామంచ భిక్షపతీ, రేణికుంట్ల కరుణాకర్, పోగుల మల్లేష్, పోగుల రాజకుమార్, రేణుకుంట్ల ఎల్లాస్వామి, గాజ సారయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ ఆశయాల మార్గదర్శి...







**మంగపేట, ఏప్రిల్ 14, అక్షర సవాల్:** పేద బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు, దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమాజంలో అంటరానితనం నిర్మూలన వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజల ఆశయాలకు మార్గదర్శి గా నిలిచారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్ర పరిధిలోని కమలాపురం మంగపేట రాజుపేట తిమ్మంపేట గ్రామాలలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై టివిఆర్ సూరి ఏఎస్ఐ శ్రీకాంత్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి కేక్ కట్చేసి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఏసుపాదం విద్యాశాఖ అధికారి పొదెం మేనక అంబేద్కర్ సంఘం మండల వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు యెంపెల్లి సమ్మయ్య గంగెర్ల రాజారత్నం పళ్ళికొండ యాదగిరి మంగపేట అంబేద్కర్ విగ్రహ ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు పూజారి సురేంధర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జయరాం రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రమేష్, యర్రంగాని సురేష్ తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ ఎస్సీ ఎస్టీ అట్రసిటీ మెంబెర్ మురుకుట్ల నరేందర్ సోషల్ మీడియా ములుగు జిల్లా ఇంచార్జ్ కర్రి నాగేంద్ర బాబు,మైనారిటీ నాయకులు హితయతుల్లా మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# ఎలుకుర్తి హావేలీలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

## డా. మార్త రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరణ

## అంబేద్కర్ ఆశయాలే భావితరాలకు దిక్సూచి

**గీసుగొండ, ఏప్రిల్ 14 । అక్షర సవాల్:** గీసుగొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిమ్స్ హైదరాబాద్ అనుసంధాన అధికారి డా. మార్త రమేష్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేశారని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడిగా అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను యువత కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, రాబోయే తరాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే ఆలోచించి రాజ్యాంగ రూపకల్పన చేసిన ఏకైక మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ దాతలు, సామాజికవేత్తలు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి, అల్లం మర్రి రెడ్డి, సర్పంచ్ వీరగోని రాజకుమార్, భరత్, చిన్నస్వామి, రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి, సునీల్, అలాగే యూత్ అంబేద్కర్ కమిటీ నిర్వాహకులు అనిల్, చంటి, చోటు, పవన్ కళ్యాణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఇది గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, యువతలో సామాజిక చైతన్యాన్ని మరింత పెంపొందించింది.



# అంబేద్కర్ ఆశయాలకు ఘన నివాళి

## సామాజిక న్యాయమే అంబేద్కర్ మార్గమని నేతల పునరుద్ఘాటన

**గీసుగొండ, ఏప్రిల్ 14 । అక్షర సవాల్:** వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వమే అంబేద్కర్ ఆశయమని, వాటి అమలే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమరారెడ్డి, కరాటే ప్రభాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, మార్కెట్ డైరెక్టర్ ఆకుల రుద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు ప్రభాకర్, దాడి శివ, తాటికొండ నరేందర్, దౌడు భరత్, దౌడు ప్రవీణ్, వరిగెల రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.





# చరిత్రను తిరగరాసిన రణ్‌వీర్ సింగ్..

**రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన మొదటి బాలీవుడ్ సినిమాగా 'ధురంధర్ 2'**

బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్య ధర్ రూపొందించిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేటను కొనసాగిస్తూ సరికొత్త మైలురాయిని అధిగమించింది. గతంలో 'బాహుబలి 2', 'పుష్ప 2' వంటి చిత్రాలు అన్ని భాషల్లో కలిపి భారీ వసూళ్లు సాధించినప్పటికీ, కేవలం హిందీ వెర్షన్‌లోనే రూ.1000 కోట్ల నెట్ వసూళ్లను సాధించిన మొదటి భారతీయ చిత్రంగా 'ధురంధర్ 2' రికార్డు సృష్టించింది. ఈ ఘనత సాధించిన తొలి బాలీవుడ్ చిత్రంగా ఇది చరిత్రలో నిలిచిపోనుంది. ఈ సినిమా విడుదలైన నాటి నుంచే థియేటర్ల వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. ట్రేడ్ అనలిస్టుల అంచనాలను తలకిందులు చేస్తూ, కేవలం 21 రోజుల్లోనే రూ.1041 కోట్ల నికర వసూళ్లను రాబట్టింది. ఇక ప్రపంచవ్యాప్తంగా గ్రాస్ వసూళ్ల విషయానికి వస్తే, ఈ చిత్రం ఇప్పటికే రూ.1665 కోట్ల మార్కును దాటి తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. 2025లో బ్లాక్‌బస్టర్ హిట్ సాధించిన 'ధురంధర్'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం, కథా బలంతో పాటు అబ్బురపరిచే యాక్షన్ సీక్వెన్స్‌లతో ప్రేక్షకులను కట్టిపడేసింది. రణ్‌వీర్ సింగ్ తన కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్‌కు తోడు, సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటుల కలయిక సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సారా అర్జున్, రాకేష్ బేడీ తమ నటనతో సినిమాకు వెన్నుముకగా నిలిచారు.

## రావు బహదూర్' నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్



వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్నలేటెస్ట్ చిత్రం 'రావు బహదూర్'. 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ ఫస్ట్ లుక్, టీజర్ ఆధారంగా ఇది ఒక విభిన్నమైన పీరియడ్ డ్రామా అని, సత్యదేవ్ తన కెరీర్‌లో డిఫరెంట్ రోల్ చేస్తున్నారని అర్థం అవుతుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మేరకు ఓ కూల్ పోస్టర్ రిలీజ్ చేస్తూ.. 'ప్రేమకు అంకితం, ప్రేమ నుండే పుట్టిన గీతం 'ఓ సుందరి'.. 'రావు బహదూర్' నుంచి ఫస్ట్ సింగిల్ ఓ సుందరి ఏప్రిల్ 15న విడుదలవుతోంది' అని తెలిపారు. ఇక విడుదల చేసిన పోస్టర్‌లో హీరో అండ్ హీరోయిన్ లుక్ కూల్‌గా ఆకట్టుకుంటోంది. కాగా.. మహేష్ బాబు, నమ్రత సమర్పిస్తున్న ఈ చిత్రం క్షీణిస్తున్న కులీన వర్గాల నేపథ్యంతో సాగుతుంది. ఇందులో సత్యదేవ్‌తో పాటు దీప థామస్, ఆనంద్ భారతి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. 2026 సమ్మర్ టార్గెటా ఈ చిత్రం రిలీజ్‌కు సిద్ధం అవుతుండగా.. డేట్ త్వరలో ప్రకటించనున్నారు మేకర్స్.



# మనకు దక్కాల్సినవి సరైన సమయం వచ్చినప్పుడే దక్కుతాయి..

మలయాళ ముద్దుగుమ్మ మమితా బైజు.. ప్రజెంట్ బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా ఆఫర్స్ అందుకుంటూ బిజీ లైఫ్ లీడ్ చేస్తుంది. ఆమె నటిస్తున్న వరుస ప్రాజెక్టులలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఒకటి. కోలీవుడ్ వర్సటైల్ యాక్టర్ సూర్య, సెన్సిబుల్ డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్టు సంబంధించిన షూటింగ్ ప్రజెంట్ శరవేగంగా జరుగుతున్నది. ఇందులో భాగంగానే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సినిమాపై ఆసక్తికర కామెంట్స్ చేసింది మమిత. 'విశ్వనాథ్ అండ్ సన్స్ చిత్రంలో ఎంటర్‌టైన్మెంట్‌తో పాటు బలమైన ఎమోషనల్ కంటెంట్ కూడా ఉంటుంది. ఇది ఒక సంపూర్ణ వినోదాత్మక చిత్రంగా రూపొందగా.. ఈ చిత్రం ప్రేక్షకులకు పూర్తిస్థాయిలో ఎగ్జైట్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుంది. నన్ను నమ్మండి.. ఈ సినిమా అద్భుతంగా ఉండబోతోంది' అని తెలిపింది. అలాగే తన సినీ ప్రయాణం గురించి మాట్లాడుతూ.. 'నేను మలయాళ చిత్రసీమలో నా ప్రయాణాన్ని ఒక సహాయ నటిగా ప్రారంభించాను. ఇప్పుడు ప్రధాన పాత్రల వైపు అడుగులు వేస్తున్నాను. ప్రతి విషయాన్ని దశలవారీగా ముందుకు తీసుకెళ్లడాన్ని నేను విశ్వసిస్తాను.. ఎందుకంటే మనకు దక్కాల్సినవి సరైన సమయానికి తప్పక మనల్ని చేరుతాయి' అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది మమిత.

# రాజశేఖర్ ఫిట్‌నెస్ సీక్రెట్



టాలీవుడ్ సీనియర్ హీరో రాజశేఖర్ ఈ మధ్యే తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టి వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరిస్తున్నాడు. కొంత కాలం క్రితం నితిన్ హీరోగా రూపొందిన ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ చిత్రంలో కీలకమైన పాత్రలో నటించి ప్రేక్షకులను అలరించాడు. ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ దగ్గర ఫెయిల్యూర్ అయింది. తాజాగా శర్వానంద్ ప్రధాన పాత్రలో రూపొందిన బైకర్ చిత్రంలో ఈయన శర్వానంద్ కి తండ్రి పాత్రలో నటించాడు. ఈ మూవీలోని రాజశేఖర్ పాత్రకు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రస్తుతం రాజశేఖర్ వయస్సు 64 సంవత్సరాలు, అయినా కూడా ఈ సీనియర్ నటుడు ఎంతో ఫిట్‌గా, అందంగా కనబడుతున్నాడు. దాంతో ఈయన ఎలాంటి డైట్ పాటిస్తాడు అని తెలుసుకోవాలి అనే ఉత్సాహం జనాల్లో బాగానే ఉంది. తాజాగా రాజశేఖర్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అందులో ఆయన రోజు ఎలాంటి ఫుడ్ తీసుకుంటారు అనేది క్లియర్గా చెప్పుకొచ్చాడు. రాజశేఖర్ మాట్లాడుతూ... నేను రోజు తీసుకునే ఆహారం విషయంలో ఎక్కువ శాతం పండ్ల రసాలకు ప్రాముఖ్యత ఇస్తాను. రోజులో వాటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటాను. కేవలం మంచి ఫుడ్ తీసుకోవడం మాత్రమే కాకుండా రోజులో కొన్ని గంటల పాటు వ్యాయామం కూడా చేస్తుంటాను. దాని ద్వారా కూడా మన శరీరం ఎంతో బాగుంటుందని, ఇలా మంచి డైట్, శరీరానికి తగిన ఎక్సర్సైజ్ రెండూ సమాన స్థాయిలో మెయింటెన్ చేయడం వల్లే తాను ఈ వయసులో కూడా అందంగా ఉన్నట్లు రాజశేఖర్ తాజాగా చెప్పుకొచ్చారు.

# రూ.10 కోట్లు పెడితే రూ.100 కోట్లు.. మలయాళంలో హిట్టు కొట్టిన తెలుగు నిర్మాత



మలయాళంలో రెండేళ్ల క్రితం సంచలన విజయం సాధించిన చిత్రాల్లో "వాళా" ఒకటి. కేవలం రూ.4 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ ఏకంగా రూ.40 కోట్లు వసూలు చేసింది. వాళా అంటే మలయాళంలో అరటి మొక్క అని అర్థం. అలాగే పనీపాటా లేకుండా తిరిగే సోమరులని కూడా అదే పేరుతో పిలుస్తారు. వాళా చిత్రానికి 'బయోపిక్ ఆఫ్ బిలియన్ బాయ్స్' అనేది ట్యాగ్‌లైన్ ఇచ్చారు.

**మలయాళంలో హిట్ కొట్టిన తెలుగు డైరెక్టర్**

2024లో వచ్చిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'వాళా 2' వచ్చింది. 'బయోపిక్ ఆఫ్ బిలియన్ బ్రోస్' అనేది ఉపశీర్షిక. ఈ రెండు భాగాలకు కథ అందించింది విపిన్ దాస్ ఒక్కరే అయినా.. దర్శకులు మాత్రం మారారు. మొదటి భాగానికి ఆనంద్ మీనన్ దర్శకత్వం వహించగా రెండో భాగాన్ని సవిన్ డైరెక్ట్ చేశాడు. సీక్వెల్‌కు రూ.10 కోట్ల బడ్జెట్ కేటాయించారు. తెలుగు నిర్మాత సాహు గారపాటి ఈ సినిమా నిర్మాతల్లో ఒకరిగా ఉన్నాడు.

**సెంచరీ కొట్టిన వాళా 2**

ఏప్రిల్ 2న విడుదలైన ఈ చిత్రం ఏకంగా సెంచరీ కొట్టింది. కేవలం వారం రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిపోవడం విశేషం. ఈ ఏడాది మన శంకరవరప్రసాద్‌గారుతో హిట్ అందుకున్న సాహు గారపాటి.. మూడు నెలల్లో వాళా 2తో మరో బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు. కాగా వాళా మొదటి భాగం హాట్‌స్టార్‌లో మలయాళంతో పాటు తెలుగులోనూ అందుబాటులో ఉంది.




# వరుణ్ తేజ్ కొరియన్ కనకరాజు నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమో!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిడ్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## బిజినెస్

### ఇకపై గంట ఆలస్యంగా రూ. 10,000 పైన డిజిటల్ చెల్లింపులు




దేశంలో డిజిటల్ మోసాలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకోనుం ది. ముఖ్యంగా యూపీఐ లావాదేవీలకు సంబంధించి అకౌంట్ నుంచి అకౌంట్‌కు బదిలీ చేసే అధిక మొత్తం లావాదేవీలను గంటసేపు నిలిపివేసేందుకు ఆర్‌బీఐ ప్రతిపాదించింది. 'డిజిటల్ చెల్లింపుల్లో భద్రతా చర్యల అన్వేషణ' చర్చా పత్రంలో ఆర్‌బీఐ ఈ మేరకు ప్రతిపాదనలు పేర్కొంది. ఇందుకు రూ. 10,000 లేదా అంతకంటే ఎక్కువ విలువైన డిజిటల్ లావాదేవీలను ప్రాసెస్ చేయడానికి ఒక గంట ఆలస్య నిబంధనను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. ఈ సమయంలో, వినియోగదారులకు లావాదేవీని రద్దు చేసుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ లావాదేవీ అనుమానాస్ప దంగా అనిపిస్తే, దాన్ని కొనసాగించడానికి ముందు బ్యాంక్ కస్టమర్ నుంచి రీ-కన్ఫర్మేషన్ తీసుకోవలసి ఉంటుంది. మర్చంట్ పేమెంట్స్, ఓటీటీ లేదా ఇతర సబ్‌స్క్రిప్షన్, లోన్, ఇన్సూరెన్స్ వంటి లావాదేవీలు, చెక్కులకు మినహాయింపు ఉంటుంది.

### టాప్ 100 ప్రైవేట్ సంస్థల్లో రిలయన్స్ రిటైల్ 7వ స్థానం




ప్రపంచంలోనే అత్యంత విలువైన ప్రైవేట్ స్టార్టప్ కంపెనీల జాబితాలో రిలయన్స్ రిటైల్ ఏడో స్థానంలో నిలిచింది. స్టాన్‌ఫోర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ రీసెర్చ్ ప్రకారం, 100 బిలియన్? డాలర్ల(రూ. 9.24 లక్షల కోట్ల)కు పైగా విలువతో రిలయన్స్ రిటైల్ ఈ ఘనతను సొంతం చేసుకుంది. రిలయన్స్ రిటైల్ 'పోస్ట్-మనీ వాల్యుయేషన్' 100 బిలియన్? డాలర్లను దాటింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా 100 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన ఏడు కంపెనీల గ్రూపు హెక్టాకార్న్లలో చేరింది. టాప్-7లో రిటైల్ రంగానికి చెందిన ఏకైక కంపెనీ రిలయన్స్ రిటైల్ కావడం విశేషం. ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, జీఐసీ, టీపీజీ, కేకేఆర్ వంటి గ్లోబల్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీకి పెట్టుబడులు వచ్చాయి. ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలు నిర్ణయించిన విలువ ద్వారానే ర్యాంకింగ్స్ కేటాయించారు. రిలయన్స్ రిటైల్‌తో పాటు, భారత్‌కు చెందిన మరో రెండు కంపెనీలు వెంచర్ క్యాపిటల్ మద్దతున్న టాప్-100 జాబితాలో ఉన్నాయి. 24 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో ఎన్ఎస్ఈ ఇండియా 27వ స్థానం, 9 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో టాటా ఈవీ 93వ స్థానంలో ఉన్నాయి.

# ఫార్మాకు ముడిపదార్థాల సరఫరా పెంపు



పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో, ఔషధ రంగానికి అవసరమైన కీలక ముడిపదార్థాల సరఫరాను ప్రభుత్వం పెంచుతోంది. దేశీయంగా ప్రాణరక్షక ఔషధాల తయారీలో ఆటంకాలు ఎదురవ్వకుండా చూసేందుకు ప్రాధాన్యమిస్తోంది. పశ్చిమాసియా యుద్ధానికి ముందు, ఔషధ రంగానికి ముడిపదార్థాలు గుజరాత్‌లోని కాండ్లా నౌకాశ్రయం ద్వారా అధికంగా వచ్చేవి. అక్కడి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలి వెళ్లేవి. యుద్ధం వల్ల ఈ దిగుమతులకు అవరోధాలు ఎదురవుతున్నాయి. అయినా కూడా ఔషధ రంగానికి కీలకమైన ప్రొపిలీన్, అమ్మోనియా, మిథేన్ వంటి వాటిని, ప్రాధాన్యతకు అనుగుణంగా, దామాషా పద్ధతిలో ఔషధ సంస్థలకు అందిస్తున్నట్లు ఔషధశాఖ సంయుక్త కార్యదర్శి టీఎల్ సత్యప్రకాశ్ వెల్లడించారు. ప్రొపిలీన్‌ను భారత్ పెట్రోలియం కార్పొరేషన్ సహా దేశీయ రిఫైనరీలే ఔషధ కంపెనీలకు అందిస్తున్నాయని తెలిపారు. ఐబ్రూఫిన్ వంటి ఔషధాలకు కావాల్సిన ఐసోప్రొపైల్ ఆల్కహాల్, ఐసోబుటైల్ బెంజీన్ వంటి ఇంటర్మీడియెట్ల తయారీ కోసం ప్రొపిలీన్‌ను వినియోగిస్తారు. అమ్మోనియాను ఎరువుల రంగం నుంచి బదిలీ చేస్తున్నారు. ఇటీవల మెథనాల్ లభ్యతపై ఆందోళన నెలకొంది. అయితే అస్సాం పెట్రోకెమికల్స్, గుజరాత్ నర్మదా వ్యాలీ ఫెర్టిలైజర్స్ దీనిని ఔషధ కంపెనీలకు సరఫరా చేస్తున్నాయి.ఏప్రిల్ 1 నుంచి 40 పెట్రో రసాయనాలపై కస్టమ్స్‌ను ప్రభుత్వం తొలగించింది. దీనివల్ల ఔషధ సంస్థలకు తయారీ వ్యయాలు అదుపులోకి వస్తాయి. దాదాపు స్థిరంగానే ధరలు: ఔషధ రంగానికి కీలకమైన సాల్వెంట్స్, యాక్టివ్ ఫార్మా ఇంగ్రేడియెంట్ల సరఫరాలో అంతర్జాతీయంగా ఆటంకాలు ఎదురవుతున్నా, దేశీయంగా ఔషధ ధరలు దాదాపు స్థిరంగానే ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. మందుల తయారీలో వాడే మెట్‌ఫామిన్, ఆస్పిరిన్ వంటి ఇంటర్మీడియెట్ల ధరల కదలికలను చురుగ్గా గమనిస్తామని సత్యప్రకాశ్ వివరించారు. మార్ఫోలిన్ వంటి వాటిపై నాణ్యతా నిబంధనలను, మందుల ప్యాకేజింగ్‌కు వాడే అల్యూమినియంపై నిబంధనలనూ తాత్కాలికంగా సడలించినట్లు తెలిపారు. ఎల్‌పీజీ, హైస్పీడ్ డీజిల్ సరఫరాలు కూడా తగినన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు.

### రిఫైనరీ మార్జిన్లపై పరిమితి
### దేశీయ ఇంధన విక్రయాలపై నష్టాలు తగ్గించడానికే




దేశీయంగా ఇంధన సరఫరా మెరుగు పరచేందుకు, ఎగుమతులపై విండ్‌ఫాల్ పన్ను విధించిన ప్రభుత్వం.. తాజాగా రిఫైనరీ మార్జిన్లపై పరిమితి విధిస్తోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధర బాగా పెరిగినా, దేశీయంగా పెట్రోల్, డీజిల్ రిటెయిల్ ధరలను సవరించలేదు. దీనివల్ల చము రు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీ) భారీగా నష్టపోతు న్నాయి. ముడిచమురును శుద్ధి చేసి, పెట్రోల్ - డీజిల్ వంటి ఇంధనాలుగా మార్చే రిఫైనరీలు మాత్రం.. ఓఎంసీలకు దిగుమతి ధర ప్రకారమే సరఫరా చేయడం ఇందుకు నేపథ్యం. ఓఎంసీలకు నష్టాలు తగ్గించేందుకే రిఫైనరీ మార్జిన్లలో కోత విధించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. దేశీయ సరఫరాల్లో కొరత నివారణకు: అంతర్జాతీయంగా చమురు సరఫరాల్లో ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దేశీయంగా కూడా ఈ ప్రభావం పడుతోంది. ముడిచమురును ఇక్కడ శుద్ధి చేసి, విదేశాలకు పెట్రో ఉత్పత్తులను ఎగుమతి చేస్తే కంపెనీలకు అధిక లాభం వస్తుంది. అయితే సరఫరాలు తక్కువగా ఉన్నందున, దేశీయంగా కొరత తలెత్తకుండా చూసేందుకు గత నెలలో డీజిల్, విమాన ఇంధనం (ఏటీఎఫ్) ఎగుమతులపై ప్రత్యేక అదనపు సుంకాన్ని (ఎస్ఏఈడీ) ప్రభుత్వం విధించింది. దీంతో పాటు రిఫైనింగ్ మార్జిన్‌ను బ్యారెల్‌కు 15 డాలర్లకు పరిమితం చేసినట్లు సమాచారం. ఇప్పటికే లీటరుకు రూ.60 తగ్గించి ఇస్తున్న ఓఎంసీలు: రిఫైనరీలు దిగుమతి చేసుకుని, తమకు విక్రయించే పెట్రోలియం ఉత్పత్తులపై లీటరుకు రూ.60 వరకు తగ్గించి చెల్లించాలని చమురు మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) ఇప్పటికే నిర్ణయించాయి. మార్చి ద్వితీయార్థానికి లీటర్ డీజిల్‌పై రూ.22.34, ఏప్రిల్ తొలి పక్షం రోజులకు రూ.60.24 తగ్గించి చెల్లిస్తున్నారు. ఏటీఎఫ్‌పై లీటరుకు రూ.50.56 రాయితీ, కిరోసిన్‌పై లీటరుకు రూ.46.31 తగ్గిస్తున్నట్లు సమాచారం.

### భారత వృద్ధి రేటు అంచనా 6.6శాతం




2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు అంచనాల ను స్వల్పంగా పెంచి 6.6 శాతానికి సవరించినట్లు ప్రపంచ బ్యాంక్ తెలిపింది. ప్రారంభంలో జీఎస్‌టి రేట్ల తగ్గింపు వినియోగదారుల డిమాండ్‌ను పెంచినప్పటికీ పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తే ప్రతికూల పరిస్థితులు వృద్ధిలో కోత విధించవచ్చని పేర్కొంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వృద్ధి అంచనాలను ఆర్‌బిఐ 6.9శాతం, ఒఇసిడి 6.1శాతం, మూడీస్ రేటింగ్స్ 6శా తంగా అంచనా వేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ బ్యాంక్ బుధవారం 'దక్షిణాసియా ఆర్థిక నివేదిక'ను విడుదల చేసింది. బలమైన దేశీయ డిమాండ్, ఎగుమతుల పటిష్టత కారణంగా, భారతదేశ వృద్ధి రేటు 2025లో నమోదైన 7.1శాతం నుండి 2026 ఆర్థిక సంవత్సరంలో 7.6శాతానికి వేగవంతమవుతుందని అంచనా వేసింది. తక్కువ ద్రవ్యోల్బణం, వస్తు సేవల పన్ను ( జిఎస్‌టి) క్రమబద్ధీకరణతో వ్యక్తిగత వినియోగ వృద్ధి వేగవంతమైం దని పేర్కొంది. "పశ్చిమాసియా యుద్ధం కారణంగా నెలకొన్న ప్రతికూలతల కారణంగా 2027 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి 6.6శా తానికి తగ్గుతుందని అంచనా వేస్తున్నాము" అని నివేదిక పేర్కొంది.

# రికార్డులు కొల్లగొట్టిన రాజస్తాన్ చిన్నోడు!

## స్పోర్ట్స్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఎందరో అనామక క్రికెటర్లను వెలుగులోకి తీసుకొచ్చింది. తాజాగా లక్నో సూపర్‌జెయిం?ట్స్ యువ కెరటం ముకుల్ చౌదరి కూడా అదే జాబితాలో చేరాడు. గురువారం కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ముకుల్ చౌదరి 27 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 54 పరుగులు నాటౌట్ మెరుపు ఇన్నింగ్స్ ఆడి లక్నోకు ఒంటిచేత్తో విజయాన్ని అందించాడు. ఈ నేపథ్యంలో ముకుల్ చౌదరి రెండు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఆ రికార్డులేంటో ఇప్పుడు ఒకసారి పరిశీలిద్దాం. కేకేఆర్‌తో మ్యాచ్‌లో ముకుల్ చౌదరి ఏడు సిక్సర్లు బాదాడు. ఏడు లేదా ఆ తర్వాతి స్థానాల్లో బ్యాటింగ్‌కు వచ్చి అత్యధిక సిక్సర్లు బాదిన తొలి లక్నో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ నేపథ్యంలో సీఎస్‌కే ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో సరసన చేరాడు. బ్రావో ఐపీఎల్ 2018 సీజన్‌లో ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో ఏడు సిక్సర్లు బాదాడు. ఇదే మ్యాచ్‌లో ముకుల్ చౌదరి.. అవేశ్‌ఖాన్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు 54 పరుగులు జోడించాడు. తద్వారా ఐపీఎల్‌లో టార్గెట్‌ను విజయవంతంగా ఛేదించిన జట్లలో లక్నోకు 8వ వికెట్‌కు అత్యధిక పరుగుల భాగస్వామ్యం అని చెప్పొచ్చు. ఇక లక్నో సూపర్‌జెయింట్స్‌కు కేకేఆర్‌పై ఇది ఐదో విజయం. ఇప్పటివరకు ఏడు మ్యాచ్‌ల్లో తలపడితే అందులో ఈడెన్ గార్డెన్స్ వేదికగానే లక్నో నాలుగు మ్యాచ్‌లు గెలవడం విశేషం.

### మ్యాచ్ మధ్యలో ఫ్లైట్ ఎక్కి వెళ్లిపోయిన సౌతాఫ్రికా ప్లేయర్



దక్షిణాఫ్రికా దేశవాలీ క్రికెట్‌లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. లయన్స్ అనే ఫ్రాంచైజీ తమ ఆల్‌రౌండర్ బేయర్స్ స్వానెపోల్‌ను సస్పెండ్ చేసింది. ఓ టోర్నీ ఫైనల్ మ్యాచ్ మధ్యలో వేదికను వదిలి వెళ్లిపోయినందుకు లయన్స్ యాజమాన్యం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. తొలుత బేయర్స్ గాయం కారణంగా మైదానాన్ని వీడాడని అంతా అనుకున్నారు. చివరికి అతను ఏకంగా వేదికనే వీడి యూకే విమానం ఎక్కినట్లు తెలిసింది. విషయం తెలిసి రిఫరి 10 మందితోనే మ్యాచ్ కొనసాగించాలని లయన్స్‌ను ఆజ్ఞాపించాడు. బేయర్స్ మైదానం వీడే సమయానికి మ్యాచ్ నువ్వా-నేనా అన్నట్లు సాగుతుంది. బేయర్స్ గైర్హాజరీలో లయన్స్ 10 మందితోనే మ్యాచ్ కొనసాగించలేక, చివరి బంతి వరకు పోరాడి ఓటమిపాలైంది. ఆ మ్యాచ్‌లో బేయర్స్ ఉండి ఉంటే, ఫలితం లయన్స్‌కు అనుకూలంగా వచ్చేది. ఆ మ్యాచ్‌లో బేయర్స్ బంతితో అద్భుతంగా రాణించి (3-44) లయన్స్‌ను మ్యాచ్‌లో నిలిపాడు. అయితే కీలక తరుణంలో హ్యాండ్ ఇచ్చి లయన్స్ ఓటమికి కారకుడయ్యాడు. ఇంతకీ బేయర్స్ అంత అర్జెంట్‌గా విమానం ఎక్కి యూకేకు ఎందుకు వెళ్లాడని ఆరా తీయగా.. అతను వోర్సెస్టర్‌షైర్ కౌంటీతో ఒప్పందంలో భాగంగా అలా చేశాడని తెలిసింది. ఆ విమానం మిస్ అయితే వోర్సెస్టర్‌షైర్‌తో ఒప్పందం ఉల్లంఘన జరుగుతుందని అలా చేసినట్లు బేయర్స్ స్వయంగా చెప్పాడు. బేయర్స్ చర్యను చాలా సిరీయస్‌గా తీసుకున్న లయన్స్ యాజమాన్యం అతని కాంట్రాక్ట్‌ను రద్దు చేసింది. బేయర్స్ అంత సాహసం ఎందుకు చేశాడని ఆరా తీయగా మరో సంచలన విషయం కూడా బయటపడింది. అతను క్రికెట్ సౌతాఫ్రికా నుంచి ఎన్‌వోసీ కూడా లేకుండానే యూకేకు పయనమైనట్లు తెలిసింది. ఈ చర్య వల్ల బేయర్స్ సౌతాఫ్రికా జాతీయ జట్టు తరఫున ఆడే అవకాశం కూడా కోల్పోతాడు. బేయర్స్ కౌంటీ ఛాన్స్ కోసం చూసుకొని ఫ్రాంచైజీతో పాటు క్రికెట్ సౌతాఫ్రికా ఆగ్రహానికి గురయ్యాడు. ఈ మొత్తం ఉదంతంపై బేయర్స్ స్పందించాడు. లయన్స్ యాజమాన్యానికి, అభిమానులకు, క్రికెట్ సౌతాఫ్రికాకు క్షమాపణలు చెప్పాడు. ఈ కౌంటీ సీజన్ నాకు చాలా ప్రత్యేకం. అందుకే అలా చేయక తప్పలేదని వివరణ ఇచ్చాడు.

### ఐపీఎల్ నిరాకరణ తర్వాత పీఎస్‌ఎల్‌లో చరిత్ర




బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రహ్మాన్ ఫ్రూా 2026లో చోటు కోల్పోయిన తర్వాత, పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ఓ భారీ రికార్డు సొంతం చేసుకున్నాడు. దాయాది లీగ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ లాహోర్ ఖలందర్స్‌కు ఆడుతున్న ముస్తాఫిజుర్.. నిన్న (ఏప్రిల్ 9) ఇస్లామాబాద్ యునైటెడ్‌తో జరిగిన మ్యాచ్‌లో 2 డాట్ బాల్స్ వేయడంతో పొట్టి క్రికెట్‌లో అత్యంత అరుదైన 3000 డాట్ బాల్స్ మైలురాయిని అధిగమించాడు.

తద్వారా పొట్టి క్రికెట్ చరిత్రలో ఈ ఘనత సాధించిన ఐదో బౌలర్‌గా చరిత్రకెక్కాడు. ముస్తాఫిజుర్‌కు ముందు డ్వేన్ బ్రావో (3681), మొహమ్మద్ ఆమిర్ (3348), ఆండ్రీ రస్సెల్ (3213), సోహైల్ తన్వీర్ (3046) మాత్రమే ఈ ఘనత సాధించారు. ముస్తాఫిజుర్ 3000 డాట్ బాల్స్ మైలురాయిని తాకిన మ్యాచ్‌లో అతని జట్టు లాహోర్ ఖలందర్స్ ఓటమిపాలైంది. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఖలందర్స్ 18.3 ఓవర్లలో 100 పరుగులకే ఆలౌటైంది. ఇస్లామాబాద్ బౌలర్లు మూకుమ్మడిగా రాణించి ఖలందర్స్‌ను కుప్పకూల్చారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనను ఇస్లామాబాద్ 10.2 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి ఆడుతుపాడుతూ ఛేదించింది. డెవాన్ కాన్వే (59) అజేయ అర్ధ సెంచరీతో ఇస్లామాబాద్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఇదిలా ఉంటే, ముస్తాఫిజుర్‌ను ఐపీఎల్ నుంచి అత్యంత సున్నితమైన పరిణామాల మధ్య తొలగించారు. 2026 సీజన్ కోసం జరిగిన వేలంలో అతన్ని కేకేఆర్ రూ. 9.2 కోట్ల భారీ మొత్తానికి సొంతం చేసుకోగా.. భారత్-బంగ్లాదేశ్ మధ్య జియో పొలిటిలక్ ఉద్రిక్తతల కారణంగా బీసీసీఐ అతని ఐపీఎల్ కాంట్రాక్ట్‌ను రద్దు చేసింది.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI** :TEL TEL / 2023/ 84132